సెవెన్ స్క్రీన్ థియేటర్లకు అనుమతులివ్వద్దు

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ముషీరాబాద్, ఏప్రిల్ 12 : ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేయబోతున్న సెవెన్ స్క్రీన్ థియేటర్లకు అనుమతులు ఇవ్వకూడదని బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు ఎంఎన్. శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాంనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ క్రాస్ రోడ్ చుట్టూ ఉన్న థియేటర్లు, వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక వాడలకు వచ్చిపోయే వాహనాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. స్థానికులు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పాత సుదర్శన్ థియేటర్, ఓడియన్ థియేటర్ల స్థానంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేయబోతున్న ఏడు స్క్రీన్లు, మరో భవనంలో ఏర్పాటు చేయబోతున్న థియేటర్లకు అనుమతులు ఇవ్వకూడదని ప్రభుత్వాన్ని కోరారు.

14న ఉచిత వైద్యశిబిరం

కాచిగూడ, ఏప్రిల్ 12: జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో రేపు ఉదయం 9:30 నుంచి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కరాటే మాస్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ..బీపీ, షుగర్, ఫిజియోథెరిపీ, దంతవైద్యం నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథిగా హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

ఎర్లీబర్డ్ పథకానికి స్పందన

30 లోపు ఆస్తి పన్ను చెల్లిస్తే ఐదు శాతం రిబేటు

● ఇప్పటి వరకు రూ.5 కోట్లు వసూలు

జీహెచ్ఎంసీ భవనం, అబిడ్స్

అబిడ్స్, ఏప్రిల్ 12 : ముందుగా ఆస్తి పన్నును వసూలు చేసేందుకు జీహెచ్ఎంసీ ప్రవేశ పెట్టిన ఎర్లీ బర్డ్ పథకం ఆస్తి పన్ను చెల్లింపుదారులకు లబ్ధి చేకూరుతోంది. ఇందులో భాగంగా ముందుగా ఆస్తి పన్ను చెల్లించే వారికి జీహెచ్ఎంసీ ఐదు శాతం రిబేటును ఇస్తోంది. గత సంవత్సరం ఆస్తి పన్ను గడువు తేదీ మార్చి 31వ తేదీకి ముగిసిన విషయం విదితమే. ఈ నెల ఈ ఎర్లీ బర్డ్ పథకాన్ని జీహెచ్ఎంసీ ప్రకటించింది. ఏప్రిల్ 30వ తేదీ లోపు ఆస్తి పన్ను చెల్లించే వారు ఐదు శాతం తగ్గించుకుని చెల్లించేందుకు గాను అధికారులు చర్యలు తీసుకున్నారు. ఫోన్‌లకు ఎస్ఎంఎస్‌లు ఇవ్వడంతో పాటు బ్యానర్‌లను ఏర్పాటు చేయడం, ఆటోల ద్వారా ప్రచారం చేపట్టేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు.

గత సంవత్సరం ఎర్లీ బర్డ్ పథకంలో భాగంగా సర్కిల్ పరిధిలో భారీగా పన్ను వసూలు కాగా ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో వసూలవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. జీహెచ్ఎంసీ సర్కిల్-14 డిప్యూటీ కమిషనర్ విద్యాధర్ పర్యవేక్షణలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎంఎస్ శైలజతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది కృషితో ఇప్పటి వరకు రూ. 5 కోట్లు వసూలయ్యాయి.

అవగాహన కల్పిస్తున్నాం..

జీహెచ్ఎంసీ ప్రవేశ పెట్టిన ఎర్లీ బర్డ్ పథకానికి స్పందన లభిస్తుంది. కొన్ని సంవత్సరాలుగా ఈ ఎర్లీ బర్డ్ పథకం ద్వారా ఏప్రిల్ మాసంలో భారీగా ఆస్తి పన్ను వసూలవుతోంది. ఈ సంవత్సరం కూడా అదే తరహాలో ఆస్తి పన్ను వసూలయ్యేలా చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఎర్లీ బర్డ్ పథకంపై అవగాహన కల్పించి ఆస్తి పన్ను చెల్లించేలా చూస్తాం.

- విద్యాధర్, డీసీ

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాజీ సీఎం కేసీఆర్ పేదల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశాన్ని శుక్రవారం గండిమైసమ్మ ఆలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, అనునిత్యం కేసీఆర్ వెంట ఉంటూ, పేదల కోసం పాటుపడే బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లాగా శ్రమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బండసూరి, సునీల్‌బిడ్లాన్, డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, అనిల్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, కె.సదానంద్, బబ్లూ సింగ్, అంటోని,రాజేశ్, నర్సింహ, బి. కృష్ణా గౌడ్ పాల్గొన్నారు.

- కాచిగూడ, ఏప్రిల్ 12

అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు అరికట్టాలి

బహుళ అంతస్తుల నిర్మాణాల ప్రతులను విడుదల చేస్తున్న ప్రతినిధులు

రవీంద్రభారతి,ఏప్రిల్12 : అబిడ్స్ సమీపంలో నిర్మిస్తున్న 42 అంతస్తుల భవనానికి అనుమతిని రద్దు చేయాలని అవినీతి నిర్మూళన ధర్మయుద్ధ సంఘం జీహెచ్ఎంసీని డిమాండ్ చేసింది. లేని పక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశంలో సంఘం అధ్యక్షుడు శివకాంత్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం. పురుశోత్తం మాట్లాడుతూ.. భవన నిర్మాణం వల్ల స్థానికులు ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని, జీహెచ్ఎంసీ కమిషనర్, సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించామన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అనుమతిని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మూకీ చిత్రం 'కావ్యరాజ్' ట్రైలర్ విడుదల

ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్

అబిడ్స్, ఏప్రిల్ 12 : గజగౌని ప్రొడక్షన్ పతాకంపై గజగౌని దయానంద్‌గౌడ్ నిర్మిస్తున్న మూకీ చిత్రం 'కావ్యరాజ్' ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని చేపట్టారు. కవితరాజ్‌పుత్, జమున, అంజలి, మధు నటీనటులుగా మధులింగాల దర్శకత్వంలో నిర్మితమవుతున్న యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ ట్రైలర్ విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్మాత దయానంద్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ మొట్టమొదటి మూకీ చిత్రంగా నిర్మితమైన కావ్యరాజ్‌ను తెలంగాణ నటుడు, నిర్మాత, దర్శకుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుగ్రహీత పైడి జయరాజ్‌కు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం నుంచి హిందీ చిత్ర పరిశ్రమను ఏలిన సూపర్‌స్టార్ మూవీ మొఘల్ జయరాజ్‌కు సరైన గౌరవం దక్కలేదని చింతిస్తూ ఈ సినిమాను జయరాజ్‌కు అంకితం చేస్తున్నామన్నారు. ప్రొడ్యూసర్ తుమ్మల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. దయానంద్ దాదా సాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత జయరాజ్‌ను ఆదర్శంగా తీసుకుని ఈ సినిమా చేయడం ఆనందంగా ఉందన్నారు. చిత్రానికి కెమెరా మెన్‌గా గిరి, స్టిల్స్ అనిల్, ఎస్ఎఫ్ఎక్స్ సాల్మన్, ఎడిటర్ శ్రీనివాస్, పీఆర్ఓగా బాశీంశెట్టి వీరబాబు వ్యవహరించారు. రావణలంక హీరో క్రిష, కొరియోగ్రాఫర్ కట్ల రాజేంద్ర ప్రసాద్, మధుకర్‌రెడ్డి, చైల్డ్ ఆర్టిస్ట్ గజగౌని శివాంశ్ గౌడ్, కంచర్ల లక్ష్మి, కాత్యాయని, శ్రీ భరణి, మల్లికార్జున్‌గౌడ్, పీఆర్ఓ వీరబాబు పాల్గొన్నారు.

ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఘంటసాల గుడి వార్షికోత్సవాలు శుక్రవారం జరిగాయి. కార్యక్రమంలో ధర్మకర్త వంశీ రామరాజు పాల్గొని ఘంటసాలకు నివాళులర్పించారు. శైలజ, సుజారమణ, వెంకటేశ్వరరావు, రమణరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

- ముషీరాబాద్, ఏప్రిల్ 12

రమణకు కళావెంకట దీక్షితులు పురస్కారం

ముషీరాబాద్, ఏప్రిల్ 12: చిక్కడపల్లి త్యాగరాయ గానసభ పూర్వ అధ్యక్షుడు కళా వెంకట దీక్షితులు జయంతిని పురస్కరించుకొని సాహితీవేత్త, రచయిత రమణ వెలమకనికి వెంకట దీక్షితులు స్మారక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని రమణకు పురస్కారాన్ని అందజేశారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు అంజి బాబు, శంకర ప్రసాద్ పాల్గొన్నారు.

సమాజ సేవతోనే గుర్తింపు

ప్రతి ఒక్కరూ సామాజిక సేవల్లో పాల్గొంటేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని సెయింట్ ఆంథోని ఫాతిమా స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ పి. జోసెఫ్ అన్నారు. క్రిస్టియన్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (సైమా)వారి ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతి లోని మెయిన్‌హాల్‌లో పలువురు సామాజిక సేవకులకు 'సైమా'అవార్డ్సు ప్రదానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి.జోసెఫ్ విచ్చేసి అవార్డులను బహూకరించారు.

- రవీంద్రభారతి

ఎన్ఎండీసీ ఉద్యోగ సంఘం ఎస్‌టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కారుణ్య భారతి ఆశ్రమంలో విద్యార్థులకు పాఠశాల బ్యాగులతో పాటు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బి.హనుమంత్‌రావు, శ్రీపవన్ కుమార్, దీపిక, ఊరడి సత్యనారాయణ, పాండుచారి పాల్గొన్నారు.

- చాంద్రాయణగుట్ట

కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరిస్తా

చిక్కడపల్లి, ఏప్రిల్ 12 : గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి టోని స్ట్రీట్ నంబర్ 1,2 బాపు నగర్ ప్రాంతాల్లో కలుషిత నీటి సరఫరాను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లుని డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ అన్నారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరుకు శుక్రవారం కలుషిత నీటి సరఫరా జరుగుతున్న ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటించి సమస్యను తెలుసుకొని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎ.వినయ్‌కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

విరిగిన చెట్టు..తప్పిన ప్రమాదం

నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్ మెయిన్‌రోడ్డులో కిషన్‌రావు దవాఖానకు ఎదురుగా ఉన్న ఓ పెద్ద చెట్టు నేలకూలింది. రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. రహదారిపై చెట్టు పడడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ వై.అమృత ఘటనా స్థలానికి వచ్చి డీఆర్ఎఫ్ సిబ్బందిని పిలించి కొమ్మలను తొలగింపజేశారు.

- అంబర్‌పేట

అధికారంలోకి రావడం ఖాయం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ ఎంపీ అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం డివిజన్‌లోని పద్మనాభనగర్, కరోల్‌బాగ్, జాన్‌దార్‌నగర్, దిల్‌షాద్‌నగర్ ప్రాంతాల్లో కిషన్‌రెడ్డి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతంరావు, అధికార ప్రతినిధి రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాహుల్ చంద్ర, ఇన్‌చార్జి యాదిరెడ్డి, నాయకులు భుజేందర్, పవన్‌కుమార్ ముఖేశ్ కుమార్, అనంద్‌రావు, బంగారి ప్రకాశ్, బాబూరావు, ఐలయ్య పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

ఎలహంక రైల్లో దొంగతనం

కాచిగూడ, ఏప్రిల్ 12: ఎలహంక రైల్లో ప్రయాణికురాలి మంగళసూత్రాన్ని దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. హిందుపూర్‌నకు చెందిన వేమనపల్లి భారతి ఎలహంక రైల్లో కాచిగూడకు వస్తుండగా అలంపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు రైల్లోకి ప్రవేశించి మెడలోని 47 గ్రాముల మంగళసూత్రాన్ని లాక్కొని పారిపోయారు. కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో భారతి శుక్రవారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం మహబూబ్‌నగర్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

పవన్‌కు పరామర్శ

వైఫై బార్ అండ్ రెస్టారెంట్ గొడవలో మూడు రోజుల క్రితం తీవ్రంగా గాయపడిన నాగుల్‌చింతకు చెందిన పవన్‌ను శుక్రవారం అస్త్ర వైద్యశాలలో మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ పరామర్శించారు. గొడవ కారణాలను అడిగి తెలుసుకున్నారు. పవన్‌పై దాడి చేసి మెడపై బ్లేడ్‌తో గాయపర్చడంతో 36 కుట్లు పడ్డాయని అన్నారు. పోలీసులు దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో అంబరీ దినేశ్, సచిన్ ఉన్నారు.

- చాంద్రాయణగుట్ట

ఈస్ట్ జోన్ డీసీపీని కలిసిన ఫైట్ ఫర్ రైట్ సభ్యులు

శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ వ్యాయామ శాలను పరిశీలించేందుకు వచ్చిన ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్, సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్ లను ఫైట్‌ఫర్‌రైట్ చీఫ్ కన్వీనర్ రిథేశ్ జాగిర్దార్, ప్రవీణ్ పాండ్యా, హనుమాన్ వ్యాయామ శాల స్కూల్ సెక్రటరీ మైథిలీ శరణ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

- సుల్తాన్‌బజార్

గుర్తింపు లభించడం హర్షణీయం

మాట్లాడుతున్న టీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి భాస్కర్

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 12. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్(టీసీసీ)కు నేషనల్ కౌన్సిల్ చర్చెస్ ఆఫ్ ఇండియా గుర్తింపు నివ్వడాన్ని స్వాగతి స్తున్నట్లు టీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి. భాస్కర్ అన్నారు. శుక్రవారం రాంకోఠిలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ నాల్గవ వార్షికోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 1 ప్రధాన చర్చిలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీసీసీ నూతన చైర్మన్‌గా బిషప్ పద్మారావు, వైస్ చైర్మన్‌గా ఎంఏ డానియల్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ టి. భాస్కర్, కోశాధికారిగా రాబర్ట్ సూర్యప్రకాశ్, 34 మంది కార్యవర్గ సభ్యులు, బోర్డు సభ్యులు ఎన్నికయ్యారు.

బ్లేడ్‌తో దాడి..ఇద్దరు నిందితుల రిమాండ్

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 12 : ఇద్దరు వ్యక్తులపై బ్లేడ్‌తో దాడి చేసిన ఘటనలో ఓ రౌడీషీటర్‌తో పాటు మరో నిందితుడిని మొగల్‌పుర పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. నాగల్‌చింతకు చెందిన పవన్ ఈ నెల 9న లాల్‌దర్వాజలో ఉన్న వైఫై బార్ అండ్ రెస్టారెంట్‌కు వచ్చాడు. ఇదే బార్‌కు రౌడీషీటర్ షేక్ సాజిద్, భవానీనగర్‌కు చెందిన షేక్‌అమేర్ మద్యం సేవించడానికి వచ్చారు. మద్యం తాగిన తర్వాత షేక్ సాజిద్, షేక్‌అమేర్.. పవన్‌తో గొడవ పడ్డారు.

రెచ్చిపోయిన రౌడీషీటర్ షేక్ సాజిద్ తన వద్ద నున్న బ్లేడ్‌తో పవన్ మెడను కోశాడు. దీంతో రెస్టారెంట్ ఉద్యోగి సాయి ప్రసాద్ గొడవను ఆపడానికి రాగా అతనిపై కూడా దాడి చేసి ఇద్దరు పారిపోయారు. బాధితులు మొగల్‌పుర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

మైనర్‌పై లైంగికదాడి.. యువకుడి రిమాండ్

కాచిగూడ,ఏప్రిల్ 12 : మైనర్‌పై లైంగిక దాడికి పాల్పడ్డ యువకుడిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై హెచ్.నరేశ్ కథనం ప్రకారం.. మల్లేపల్లిలోని హబీబ్‌నగర్‌కు చెందిన బాలాజీ మెకానిక్. కాచిగూడకు చెందిన 17 ఏండ్ల బాలికను లొంగదీసుకొని లైంగికదాడికి పాల్పడ్డట్లు పోలీసులు పేర్కొన్నారు. బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలాజీని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

సైఫాబాద్ సైన్స్ కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సర విద్యార్థి తన్మయి ఓయూ ఇంటర్ కాలేజీయెట్ కల్చరల్ కాంపిటీషన్‌లో ప్రథమ బహుమతి సాధించింది. ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత తన్మయిని అభినందించారు.

- సుల్తాన్‌బజార్

తానాజీనగర్‌లో 17వ తేదీన సంఘ సేవకులు తాడెం శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీరామ నవమి వేడుకలు, ర్యాలీకి సంబంధిచిన పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు.

- చాంద్రాయణగుట్ట

పూరైన చాక్నావాడిలోని వీడీసీసీ రోడ్డు

చాక్నావాడిలో పూర్తైన నూతన వీడీసీసీ రోడ్డు

అబిడ్స్, ఏప్రిల్ 12 : గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని చాక్నావాడిలో నూతన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. ఈ ప్రాంతంలో రహదారి పూర్తిగా గుంతలమయం కావడంతో వాహనదారులు రాక పోకలకు నానా ఇబ్బందులు పడేవారు. ఈ ప్రాంతంలో నూతన వీడీసీసీ రోడ్డు నిర్మించేందుకు గాను నిధులు విడుదల కాగా అధికారులు టెండర్ ప్రక్రియను పూర్తిచేసి పనులను చేపట్టారు. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ ఎస్ఈ సహదేవ్ రత్నాకర్ నేతృత్వంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని రహదారుల నిర్మాణ పనులను చేపట్టారు. చాక్నావాడి ప్రాంతంలో నూతన వీడీసీసీ రోడ్డు నిర్మాణం పూర్తిచేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పేకాట రాయుళ్లపై కేసు నమోదు

కాచిగూడ, ఏప్రిల్ 12: నిబంధనలకు విరుద్ధంగా గ్రేవీయార్డులో మూడు ముక్కలాట ఆడుతున్న పేకాట రాయుళ్లపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై నరేశ్ తెలిపిన ప్రకారం.. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 6 గురు కొన్ని రోజులుగా హర్రాస్‌పెంటలోని గ్రేవీయార్డులో మూడు ముక్కలాట ఆడుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కాచిగూడ పోలీసులు గ్రేవీయార్డులో సోదాలు చేయగా రూ. 14,810తో పాటు ప్లేయింగ్ కార్డ్సు దొరికాయి. వాటిని స్వాధీనం చేసుకొని శుక్రవారం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

శుభాకాంక్షలు

ఎంఐఎం శాసనసభాపక్ష నేత, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీకి కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ నేతృత్వంలో ప్రజాప్రతినిధులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్, లంగర్‌హౌస్, టోలిచౌకి, గోల్కొండ డివిజన్ల కార్పొరేటర్ల ప్రతినిధులు వజీ ఉజ్జమాసిద్ధిఖీ, మహ్మద్ హరూన్ ఫర్హాన్, అమీన్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

అధికారుల కృషి అభినందనీయం

రంజాన్ సందర్భంగా ఎక్కడా ఇబ్బందులు లేకుండా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం టోలిచౌకిలో ఎంఐఎం యువనాయకులు అబ్దుల్ సలాం ఖాలేది ,షబ్బీర్ ఖాలేదీ ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు.

- మెహిదీపట్నం

వీధిబాలల సంరక్షణకు కృషి

సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఆర్‌డీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

చిక్కడపల్లి, ఏప్రిల్ 12 : వీధి బాలల సంరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జువనైల్ వెల్ఫేర్..సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టర్ మైథిలి అన్నారు. అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం సందర్భంగా రెయిన్‌బో ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైథిలి హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ శైలజ, డిప్యూటీ కమిషనర్ లేబర్(డీసీఎల్) రాజేంద్రప్రసాద్, సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.